సాక్షి
వైఎస్‌ఆర్ జిల్లా
గురువారం। 2। మే। 2024



బాబును నమ్మే స్థితిలో ప్రజలు లేరు
ప్రతిపక్షనేత చంద్రబాబును నమ్మే పరిస్థితిలో ప్రజలు లేరని కడప పార్లమెంటు సభ్యులు, వైఎస్సార్‌సీపీ కడప పార్లమెంటు అభ్యర్థి వైఎస్ అవినాష్‌రెడ్డి అన్నారు. -8లో



వైభవంగా వసంతోత్సవం
రామేశ్వరంలోని శ్రీ ముక్తిరామ లింగేశ్వర స్వామి ఆలయంలో గంగారాజరాజేశ్వరి సమేత ముక్తిరామలింగేశ్వరస్వామి వసంతోత్సవాన్ని బుధవారం నిర్వహించారు. -8లో

గరిష్టం/కనిష్టం
44.2/29.2
వాతావరణం
జిల్లాలో బుధవారం 29.2 – 44.2 డిగ్రీల మధ్య ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. గంటకు 3.2 కిలోమీటర్ల వేగంతో గాలులు వీచాయి.
- కడప అగ్రికల్చర్

న్యూస్‌రీల్

693 ఫిర్యాదులకు పరిష్కారం

కడప సెవెన్‌రోడ్స్: జిల్లాలో ఎన్నికల ప్రవర్తన నియమావళి ఉల్లంఘనపై మొత్తం 701 ఫిర్యాదులు అందగా 693 ఫిర్యాదులకు పరిష్కారం అందించామని జిల్లా ఎన్నికల అధికారి విజయరామరాజు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో ఎన్నికల ప్రవర్తనా నియమావళి ఉల్లంఘనలపై వేర్వేరు ఫిర్యాదు వేదికల ద్వారా అందిన ఫిర్యాదులపై జిల్లా ఎన్నికల అధికారి ఆధ్వర్యంలో చర్యలు తీసుకోవడం జరుగుతోంది. అందులో భాగంగా బుధవారం మధ్యాహ్నం 2 గంటలకు జిల్లా కలెక్టరేట్ లోని జిల్లా ఇంటిగ్రేటెడ్ కమాండ్ సెంటర్ ఫిర్యాదుల పరిష్కార నివేదికను విడుదల చేయడం జరిగిందని పేర్కొన్నారు.

- సి-విజిల్ ద్వారా మొత్తం 446 కేసులు నమోదు కాగా అందులో 279 నిజనిర్ధారణ కాగా, 167 నిరాధారమైనవిగా గుర్తించామని తెలిపారు. అలాగే ఎఫ్ఎస్‌టీ., ఎస్ఎస్‌టీ., పోలీసు ఎన్‌ఫోర్స్‌మెంట్ టీమ్స్ ద్వారా చేపట్టిన సీజర్ మేనేజ్మెంట్ ప్రక్రియ ద్వారా కోడ్ అమలులోకి వచ్చినప్పటి నుంచి ఇప్పటి వరకు జిల్లా వ్యాప్తంగా రూ.3,92,97,415 ల మేర నగదు, రూ.7,69,61,048 ల విలువైన లిక్కర్, ఇతర వస్తువులను సీజ్ చేశారు. అలాగే 1,200 ఎఫ్ఐఆర్ కేసులు నమోదు చేయడం జరిగిందని ఆయన వివరించారు.

క్రికెట్ శిక్షణను సద్వినియోగం చేసుకోండి



క్రీడాకారులతో మాట్లాడుతున్న సీఏవైడీ ప్రతినిధులు

కడప స్పోర్ట్స్: కడప నగరంలోని డీఎస్ఏ క్రీడా మైదానంలో క్రికెట్ అసోసియేషన్ ఆఫ్ వైఎస్ఆర్ డిస్ట్రిక్ట్ (సీఏవైడీ) ఆధ్వర్యంలో వేసవి క్రికెట్ శిక్షణ శిబిరం ప్రారంభమైంది. ఈ శిబిరాన్ని సౌత్‌జోన్ గేమ్ డెవలప్‌మెంట్ మేనేజర్ ఎస్. ఖాజామైనుద్దీన్ ముఖ్యఅతిథిగా విచ్చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్ సహకారంతో సీఏవైడీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ వేసవి శిక్షణను క్రీడాకారులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. క్రికెట్ రాణించేందుకు ఇలాంటి శిబిరాలు దోహదం చేస్తాయన్నారు. క్యాంపు తర్వాత కూడా ప్రొఫెషనల్‌గా రాణించాలనుకునే క్రీడాకారులకు చక్కటి అవకాశాలు ఉన్నాయన్నారు. ఏసీఏ ట్రైనర్ జె. ఆనంద్‌కుమార్, ఎస్.మహమ్మద్ ఇలియాస్, సీఏవైడీ కోచ్ అబూబకర్, ఎస్. సిద్ధిక్ తదితరులు పాల్గొన్నారు.

నేడు కడపలో చంద్రబాబు ప్రచారం

కడప రూరల్: తెలుగుదేశం పార్టీ నేత నారా చంద్రబాబునాయుడు గురువారం కడపలో నిర్వహించే ఎన్నికల ప్రచారంలో పాల్గొనున్నారు. ఆయన రాయచోటిలో ఎన్నికల ప్రచారం ముగించుకొని సాయంత్రం 5.40 గంటలకు హెలిక్యాప్టర్ ద్వారా కడప విమానాశ్రయం చేరుకుంటారు. అక్కడి నుంచి రోడ్డు మార్గాన 5.55 గంటలకు కడప నగరంలోని రైల్వే స్టేషన్ రోడ్డులో గల డీసీసీ బ్యాంకు కూడలికి చేరుకుంటారు. అక్కడి నుంచి ఏడు రోడ్ల కూడలి వరకు రోడ్ షోలో పాల్గొంటారు. అనంతరం అక్కడే 8.15 గంటల వరకు ప్రసంగిస్తారని పార్టీ వర్గాలు తెలిపాయి.

సెమిస్టర్ పరీక్షా ఫలితాలు విడుదల



సెమిస్టర్ పరీక్షా ఫలితాలను విడుదల చేస్తున్న వీసీ, రిజిస్ట్రార్, సీఈ తదితరులు

వైవీయూ: యోగివేమన విశ్వవిద్యాలయం పోస్ట్ గ్రాడ్యుయేషన్ 1, 3 సెమిస్టర్ల పరీక్ష ఫలితాలను విశ్వవిద్యాలయం వీసీ చింతా సుధాకర్, రిజిస్ట్రార్ వై.పి వెంకటసుబ్బయ్య, కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ ఎన్. ఈశ్వర్ రెడ్డి తో కలిసి తన ఛాంబర్ లో బుధవారం విడుదల చేశారు. ఈ సందర్భంగా వీసీ ఫలితాలను విశ్లేషిస్తూ ఎంఏ మూడో సెమిస్టర్ తెలుగు, ఇంగ్లీష్, హిస్టరీ, పిఎస్ అండ్ పిఏ, ఎకనామిక్స్, ఉర్దూ, ఎం కామ్, అలానే ఎమ్మెస్సీ బయో కెమిస్ట్రీ, బోటనీ, ఎన్విరాన్మెంటల్ సైన్స్, ఫుడ్ టెక్నాలజీ, జెనెటిక్స్, జియాలజీ ఫిజిక్స్ సైకాలజీ, జువాలజీ, ఫిజికల్ ఎడ్యుకేషన్, మైక్రోబయాలజీ సబ్జెక్టుల్లో 100శాతం మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారన్నారు. ఎంఏ ఫస్ట్ సెమిస్టర్ తెలుగు, ఇంగ్లీష్, హిస్టరీ, ఎకనామిక్స్, ఉర్దూ, ఎం కామ్ కోర్సులలో 100 శాతం మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారన్నారు. అలానే ఎమ్మెస్సీ ఫస్ట్ సెమిస్టర్ లో ఎన్విరాన్మెంటల్ సైన్స్, ఫుడ్ సైన్స్, జియాలజీ, సైకాలజీ ఎంపీఈడీ కోర్సుల్లో 100శాతం ఫలితాలు వచ్చాయన్నారు. సహాయ పరీక్షల నియంత్రణ అధికారులు డాక్టర్ కె. శ్రీనివాసరావు, డాక్టర్ మమత, చీఫ్ ఇంజనీర్ రాజశేఖర్ రెడ్డి పాల్గొన్నారు.

ఈ పాపం బాబుదే!

వానొచ్చినా..వరదొచ్చినా..ఎలాంటి విపత్కర పరిస్థితి ఎదురైనా ఠంఛన్‌గా ఒకటొవ తేదీనే అత్యధిక శాతం మంది పింఛన్ సొమ్మును పొందే వారు. అందుకు కారణం ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధులుగా ఉన్న వలంటీర్లే. టీడీపీ నేత చంద్రబాబు అండ్ కో కుటిల రాజకీయాల కారణంగా వలంటీర్‌లు విధులకు దూరంగా ఉండాల్సి వచ్చింది. ఆ ప్రభావం పింఛన్లపై..తద్వారా పండుటాకులపై పడిందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది.

- రెండు నెలల క్రితం ఒక్క రోజులోనే 94 శాతానికి పైగా పింఛన్ల పంపిణీ
- నేడు తక్కువశాతం నమోదు
- వలంటీర్ లేని వ్యవస్థతోనే కారణం



కడప రూరల్: జిల్లా వ్యాప్తంగా బుధవారం పింఛన్ల పంపిణీ ప్రారంభమైంది. వలంటీర్‌లు ఉన్నప్పుడు మొదటి రోజే 94 శాతానికి పైగా పింఛన్ల పంపిణీ జరిగేది. తాజాగా వలంటీర్‌లు లేకపోవడంతో ఆ ప్రభావం పింఛన్ల పంపిణీపై తీవ్రంగా పడింది. జిల్లా వ్యాప్తంగా మొత్తం 2,67,492 పింఛన్లకు గాను రూ.79.10 కోట్లను అందజేయాలి. అందులో భాగంగా 1,87,103 మందికి బ్యాంకుల ద్వారా (లబ్ధిదారుల ఖాతాలకు) పింఛన్ సొమ్మును పొందేలా చర్యలు చేపట్టారు. 80,389 మందికి అనారోగ్యం ఉన్నవారికి, బ్యాంకు ఖాతాలకు ఆధార్ లింక్ కాని వారికి ఇంటి వద్దే సచివాలయ సిబ్బంది ద్వారా పింఛన్ సొమ్మును ఇచ్చేలా ఏర్పాట్లు చేశారు. బుధవారం బ్యాంకులకు సెలవు కావడంతో పింఛన్ సొమ్మును డ్రా చేసుకోవడం కుదరలేదు. కాగా సచివాలయ సిబ్బంది ఇంటింటికీ పింఛన్ల పంపిణీలో భాగంగా 80,389 పింఛన్లకు గాను సాయంత్రం 6.68 గంటల సమయానికి కేవలం 57,883 మందికి రూ.16.56,63,500 మాత్రమే పింపిణీ చేశారు. దీంతో గతంలో ఎప్పుడూ లేని విధంగా మొదటి రోజు పింఛన్ల పంపిణీ తక్కువ శాతంగా నమోదైంది. అందుకు కారణం వలంటీర్ లేకపోవడమే అనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. అదే వలంటీర్‌లు ఉండి ఉంటే మొదటి రోజే 94 శాతానికి పైగా పంపిణీ జరిగేది. తాజాగా అధికారులు అన్ని చర్యలు చేపట్టినప్పటికీ బ్యాంకులకు సెలవు దినం కావడంతో అత్యధిక శాతం మంది పింఛన్‌ను పొందలేకపోయారు.

పింఛన్ కోసం పలువురు ఆరా...

జిల్లా వ్యాప్తంగా పింఛన్ కోసం పలువురు ఎండను సైతం లెక్క చేయకుండా సచివాలయాలకు, బ్యాంకుల వద్దకు వెళ్లి ఆరా తీశారు. సచివాలయ సిబ్బంది మాత్రం మీరెవ్వరు ఇక్కడికి రావద్దు,మేమే మీ ఇంటికి వచ్చి పింఛన్ సొమ్మును అందజేస్తాం అని చెప్పారు. అలాగే బ్యాంకులకు సెలవు అని తెలియక చాలా మంది పింఛన్ కోసం బ్యాంకుల వద్దకు వెళ్లి నిరాశగా వెనక్కి వచ్చారు. పాపం..పింఛన్ల కోసం అవ్వాతాతలు అగచాట్లు పడుతున్నారు..మానవతా దృక్పథంతో వలంటీర్‌ల ద్వారా పింఛన్లను పంపిణీ చేసి ఉంటే బాగుండేదని అభిప్రాయం వ్యక్తం అవుతోంది.

పింఛన్‌పైనే ఆధారపడి బతుకుతున్నా



ప్రతి నెలా జగనన్న ప్రభుత్వంలో వలంటీర్లు అందించే పింఛన్‌పై ఆధారపడి జీవనం సాగిస్తున్నా. నాకు ఆలనాపాలనా చూసేవారు లేరు. కానీ ఈ నెల పింఛన్ ఇంకా అందలేదు. నాకు బ్యాంక్ అకౌంట్ లేదు. నాకు పింఛన్ ఎలా అందుతుందోనని అయోమయంలో ఉన్నాను. నా పింఛన్ నాకు ఇప్పించి పుణ్యం కట్టుకోండి మహాప్రభో.
–లక్షుమ్మ, ఐత్రంపేట, బి.కోడూరు మండలం

మా ఉసురు ఊరికే పోదు



ప్రతి నెల 1వ తేదీ తెల్లవారకముందే పింఛన్ ఇచ్చే వలంటీర్లను ఎన్నికల సాకుతో పక్కన పెట్టడం దుర్మార్గమైన చర్య. పింఛన్ల కోసం రెండోసారి ఇలా ఎవరు ఇస్తారో, ఎక్కడ ఇస్తారో తెలియక ఉదయం నుంచి తిరుగుతున్నాను. కొంత మంది బ్యాంకు అకౌంట్‌కు వేస్తారంటున్నారు. కొంత మందేమో తెలియదు అంటున్నారు. నాకు ఈ వయస్సులో ఇలాంటి వేదనకు గురిచేసిన వారికి మా ఉసురు ఊరికే పోదు. –బాలమ్మ, శ్రీరామ్‌నగర్, బి.కోడూరు మండలం

ఎన్ని ఇబ్బందులో..



వలంటీర్లు ఉన్నప్పుడు ఇంటి వద్దకొచ్చి పింఛన్ డబ్బులు అందించే వారు. ఇప్పుడు వలంటీర్లు లేకపోవడంతో పింఛన్ డబ్బులు ఎక్కడ ఇస్తారో తెలియని స్థితిలో ఉన్నాం. పింఛన్ డబ్బుల కోసం సచివాలయానికి పోతే బ్యాంక్ అకౌంట్‌లో డబ్బులు పడినట్లు చెబుతున్నారు. వలంటీర్ వ్యవస్థ వల్ల మాకు డబ్బులు సకాలంలో అందేవి ఇప్పుడు అందలేదు. ఐదేళ్ల కిందట పడిన కష్టాలు మళ్లీ మొదలయ్యాయి. –చెప్పలి ఈశ్వరమ్మ, 3వ వార్డు సచివాలయం, ఎర్రగుంట్ల మున్సిపాలిటీ

వృద్ధులను కష్టపెట్టడమా..



నెల నెల ఇంటి వద్దే వలంటీర్ల ద్వారా పింఛన్ తీసుకుంటున్నాం. ఎన్నికల పుణ్యమా అని చంద్రబాబునాయుడు వారి బినామీల ద్వారా ఎన్నికల కమిషన్‌కు వలంటరీ వ్యవస్థలను పక్కన పెట్టాలని ఫిర్యాదు చేశారు. మాలాంటోళ్లకు ఇది ఇబ్బందిగా ఉంది. వృద్ధుల ఉసురు తగలక తప్పదు. పింఛన్ బ్యాంక్ అకౌంట్‌లో పడిందా లేదా అనే సమాచారం తెలియడం లేదు. ఒకవేళ అకౌంట్‌లో పడినా బ్యాంకుకు వెళ్లి తెచ్చుకోలేని పరిస్థితి ఏర్పడింది. ఎప్పుడు పింఛన్ వస్తుందో కూడా తెలియని పరిస్థితి. వలంటీర్ల ద్వారా ఎలాంటి ఇబ్బంది లేకుండా 58 నెలలుగా ఇంటి వద్దే పింఛన్ తీసుకుంటున్నాం. అప్పుడు లేని ఇబ్బంది ఇప్పుడు ఎందుకు వచ్చిందో తెలియదు.
–మల్లుమస్తాన్‌రెడ్డి, రాచాయపేట, గోపవరం మండలం

మాబోటోళ్ల ఉసురు తగలకమానదు



నాపేరు కృష్ణమ్మ. మాది రాజంపేట. పోయిన నెల కాక అంతముందు నెల వరకు వలంటీర్లు ఇంటికి వచ్చి మాకు ఇబ్బంది లేకుండా పింఛన్ ఇచ్చేవాళ్లు. పోయిన నెల నుంచి టీడీపోళ్లు వలంటీర్లతో డబ్బు ఈయనీకుండా సేసినారు. పోయిన నెల ఎట్టోకట్ట సచివాలయం కాడికిపోయి పింఛన్ తెచ్చుకున్నా. ఈనెల సచివాలయం కాడ కూడా ఈయనీకుండా సేసినారు. ఇప్పుడు నా పింఛన్ బ్యాంకులో వేసినారంట. నాకు సదువు రాదు. బ్యాంకుకు పోయి కాయితం రాయిచ్చి డబ్బు తెచ్చుకోవాలంటే నాబోటోల్లకు అయ్యేపనేనా. నాయకులు జగన్‌లాగా పెజలకు ఏదైనా మంచి సేయాలి కాని, ఇట్ట కట్టాలు పెట్టే పనులు చేస్తే నాబోటోళ్ల ఉసురు తగలక పోదు. – ఎం.కృష్ణమ్మ, రాజంపేట

‘ప్రైవేటు’లో అర్హులకు ఉచిత అడ్మిషన్లు

- మొదటిదశలో 628 మంది ఎంపిక
- డీఈఓ మర్రెడ్డి అనురాధ

కడప ఎడ్యుకేషన్: ప్రభుత్వ సాయంతో కార్పొరేట్, ప్రైవేట్ పాఠశాలల్లో ఉచితంగా అడ్మిషన్ల కోసం మొదటిదశలో 628 మందిని ఎంపిక చేసినట్లు జిల్లా విద్యాశాఖ అధికారి మర్రెడ్డి అనురాధ తెలిపారు. ప్రైవేటు పాఠశాలల్లో ఎంపికయిన విద్యార్థులకు నేరుగా ఏ పాఠశాలకు ఎంపిక అయినది తెలియచేస్తూ మేసేజ్‌లు కూడా వెళ్లినట్లు తెలిపారు. జిల్లాలోని 36 మండలాలకు 626 మందికి సమాచారం పంపినట్లు తెలిపారు. ఎంపికి చేయబడిన ప్రైవేటు పాఠశాలలు ఆయా విద్యార్థులను వెంటనే చేర్చుకోవాలని ఆదేశించారు. ఆర్‌టీఈ చట్టం ప్రకారం ప్రైవేటు, కార్పొరేట్ పాఠశాలల్లో 25 శాతం సీట్లను పేద పిల్లలకు కేటాయించాలనే చట్టం ఉందన్నారు. 1వ తరగతిలో మాత్రమే ఈ అడ్మిషన్లు ఉంటాయన్నారు. ఐబీ, సీబీఎస్‌ఈ, ఐసీఎస్‌ఈ, స్టేట్ సిలబస్‌లను పిల్లల సమీప ప్రాంతాల్లోని, నివాస ప్రాంతాల్లోని అన్ని రకాల రిజిస్టర్ కాబడిన ప్రైవేట్, అన్ ఎయిడెడ్ పాఠశాలల్లో 25 శాతం సీట్లు కేటాయించబడతాయన్నారు. ఎస్‌సి, ఎస్టీ, ఈడబ్ల్యూఎస్, సిడబ్ల్యుఎస్‌ఎన్ వర్గాకు ఈ సీట్లు కేటాయిస్తారని చెప్పారు. అనాధ పిల్లలు, హెచ్ఐవి బాధితులు, దివ్యాంగుల వంటి ప్రతి కూల పరిస్థితులను ఎదుర్కొంటున్న వర్గాల వారికి 5శాతం, ఎస్‌సిలకు 10 శాతం, ఎస్టీలకు 4 శాతం బలహీన వర్గాలకు చెందిన బీసీ, మైనార్టీ, ఓసీ అనగా రూ. 1,20,000 సంవత్సరం ఆదాయం కలిగిన పట్టణ ప్రాంత విద్యార్థులకు, రూ. 1,44,000 సంవత్సర ఆదాయం కలిగిన పట్టణ ప్రాంత విద్యార్థులకు 6 శాతం రిజర్వేషన్లు వర్తిస్తాయన్నారు. ఏప్రిల్ 1వ తేదీ 2018 నుంచి 31 మార్చి, 2019 మధ్య జన్మించిన పిల్లలు సిబిఎస్‌ఈ, ఐసిఎస్‌ఈ, ఐబీ పాఠశాలల్లో ప్రవేశ కోసం అర్హులు అని తెలిపారు. స్టేట్ సిలబస్ పాఠశాలల్లో ప్రవేశానికి జూన్ 1వ తేదీ 2018 నుంచి 30 జూన్ 2019 మధ్యన జన్మించిన వారై ఉండాలని తెలిపారు. ఈ నెల 7వ తేదీలోగా మండల విద్యాశాఖ అధికారులు వారి వారి మండలాల్లో ఎంతమంది అడ్మిషన్స్ పొందారో ఎంతమంది పొందలేదో కారణాలను తెలియచేయాలన్నారు.

అడుగడుగునా ఆత్మీయత



-వివరాలు 8వ పేజీలో

సీఎం వైఎస్ జగన్ సతీమణి వైఎస్ భారతి రెడ్డి ప్రచారానికి అడుగడుగునా జనం నీరాజనం పలుకుతున్నారు. దిష్టి తీస్తూ కొందరు.. హారతి ఇస్తూ మరికొందరు తమ ప్రేమను చాటుకుంటున్నారు. ‘ఎండనబడి వచ్చావ్.. ఇదిగో తల్లీ ’ అంటూ చల్లని పానీయాలు ఇచ్చి ఆమెపై తమ అభిమానాన్ని చాటుకుంటున్నారు.బుధవారం వైఎస్ భారతి సింహాద్రిపురం మండలం రావులకొలను పంచాయతీలో ప్రచారం చేశారు.
– సింహాద్రిపురం

గొడవలకు పాల్పడితే కఠినచర్యలు

జమ్మలమడుగు రూరల్ (మైలవరం): సార్వత్రిక ఎన్నికల్లో గొడవలకు పాల్పడితే ఎంతటివారినైనా ఉపేక్షించేది లేదని జిల్లా అడిషనల్ ఎస్పీ వెంకటరాముడు హెచ్చరించారు. బుధవారం మైలవరం మండలం దొమ్మరనంద్యాల గ్రామంలో జమ్మలమడుగు డీఎస్పీ యశ్వంత్‌తో కలసి పర్యటించారు. ఈ సందర్భంగా జిల్లా అడిషనల్ ఎస్పీ మాట్లాడుతూ గ్రామాల్లో ఎన్నికలు ప్రశాంతంగా జరిగే విధంగా పార్టీ నాయకులు పోలీస్ అధికారులకు సహకరించాలని ఆయన తెలిపారు. అలాగే ప్రజలు కూడా ఎటువంటి భయాందోళనలకు గురి కాకుండా నిర్భయంగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. ఏమైన సమాచారం ఉంటే వెంటనే పోలీస్‌లకు తెలియజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ట్రెనీ డీఎస్పీ శ్రీకాంత్ ఎస్ఐ రెడ్డి సురేష్ తదితరులు పాల్గొన్నారు.



ప్రజలకు సూచనలు చేస్తున్న పోలీస్ అధికారులు

కార్మికుల పక్షపాతి వైఎస్సార్‌టీయూసీ



కేక్ కట్ చేస్తున్న వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షుడు కె. సురేష్ బాబు తదితరులు

వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో ఘనంగా మే డే వేడుకలు

కడప కార్పొరేషన్: వైఎస్సార్ ట్రేడ్ యూనియన్ కార్మికుల పక్షపాతిగా పనిచేయాలని వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షులు కె. సురేష్ బాబు తెలిపారు. మే డే సందర్భంగా స్థానిక పార్టీ కార్యాలయంలో వైఎస్సార్‌టీయూసీ జిల్లా అధ్యక్షుడు జాషువా, నగర అధ్యక్షుడు ఏ1 నాగరాజు ఆధ్వర్యంలో జెండాను ఎగురశారు. మే డే సందర్భంగా కార్మికులందరికీ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం సురేష్ బాబు మాట్లాడుతూ ‘కార్మికులంటే బానిసలు కాదంటూ ప్రపంచమంతా ఏకమై తమ హక్కులు సాధించుకున్న రోజే మే డే అన్నారు. కార్మికులు, వారి కుటుంబాలను మంచి ఉన్నత స్థానంలో నిలిపే ఉద్దేశ్యంతో ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్మోహన్ రెడ్డి అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టారన్నారు. విద్యార్థులకు అమ్మఒడి, ఫీజు రీయంబర్స్‌మెంట్, విద్యా దీవన, వసతి దీవెన అనే సంక్షేమ పథకాలు ఇచ్చే ఏకైక ముఖ్యమంత్రి జగనే అన్నారు. 2024 ఎన్నికల్లో తిరిగి మనమందరం కలసి జగనన్నను మరోసారి ముఖ్యమంత్రిని చేసుకుందామని పిలుపునిచ్చారు.కార్మికుల కష్టనష్టాల్లో వైఎస్సార్‌సీపీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. డిప్యూటీ సీఎం సోదరుడు అహ్మద్‌బాషా, ఏపీ సోషల్ వెల్ఫేర్‌బోర్డు ఛైర్మెన్ పులి సునీల్, డిప్యూటీ మేయర్ నిత్యానందరెడ్డి, ఎస్సీసెల్ జిల్లా అధ్యక్షుడు సీహెచ్ వినోద్, ఎస్టీసెల్ జిల్లా అధ్యక్షుడు వేణుగోపాల్ నాయక్, వైఎస్సార్‌టీయూసీ గౌరవ అధ్యక్షురాలు టీపీ వెంకటసుబ్బమ్మ , జిల్లా ప్రధాన కార్యదర్శి సుదర్శన్ రాయల్, శ్రీరాములు, నరసింహ, ఫ్రూట్, బండ్లు జిల్లా అధ్యక్షులు మియ్యా, ఫయాజ్, సెల్వం ఆచారి, సాయిదత్త, లక్ష్మీనారాయణ, ఉమామహేశ్వరి, సునీత, నారాయణమ్మ, చైతన్య, సర్వస్వతి, విజయకుమారి, జహీరాభాను, సుశీలమ్మ పాల్గొన్నారు.

దరఖాస్తుల ఆహ్వానం

రాయచోటి టౌన్: ప్రధాన మంత్రి రాష్ట్రీయ బాల పురస్కార్ అవార్డు కోసం దరఖాస్తులు చేసుకోవాలని జిల్లా స్త్రీ, శిశు అభివృద్ధి సాధికారిత అధికారి శశికళ బుధవారం ఒక ప్రకటలో పేర్కొన్నారు. 2024–2025 సంవత్సానికి గాను ఆదర్శప్రాయమైన పనులు, జాతీయ స్థాయి క్రీడలు, సంఘసేవ, సైన్స్, సైన్స్ టెక్నాలజీ, పర్యావరణం, ఆర్ట్స్, లలితకళలు, వినూత్నమైన సేవలు అందించిన 5 నుంచి 18 ఏళ్ల లోపు వారు వీటి కోసం దరఖాస్తులు చేసుకోవచ్చున్నారు. అప్లికేషన్లు ఆన్ లైన్ ద్వారా మాత్రమే స్వీకరించనున్నట్లు వివరించారు. https://awards.gov.in ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చునని సూచించారు.

మాకు అవినీతి చరిత్రే లేదు!

- ఎమ్మెల్సీ గోవిందరెడ్డి, ఎమ్మెల్యేగా నాపైనా ఒక్క అవినీతి ఆరోపణ చూపించు
- రాష్ట్రాన్ని చీల్చిన కాంగ్రెస్ పార్టీకి ఓట్లు వేయమని నిస్సిగ్గుగా అడుగుతున్నావ్
- ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి వ్యక్తిత్వం ఏమిటో జిల్లా ప్రజలకు తెలుసు
- పీసీసీ అధ్యక్షరాలుపై మండిపడ్డ బద్వేల్ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ సుధా



ఎమ్మెల్యే డాక్టర్ సుధా

సాక్షి ప్రతినిధి, కడప: ‘పీసీసీ అధ్యక్షురాలు షర్మిల మిడిమిడి జ్ఞానంతో వ్యవహరిస్తున్నారు. ఎమ్మెల్సీ గోవింద రెడ్డిపై, నాపై అవినీతి చరిత్రే అంటే జనం నవ్విపోతున్నారు. మీకు చేతనైతే మాపై అవినీతి ఆరోపణలు చూపించాలని’ షర్మిలకు ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ సుధ సవాల్ చేశారు. బుధవారం సాయంత్రం ఆమె మీడియాతో మాట్లాడారు. కడప ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి వ్యక్తిత్వం ఏంటో జిల్లా ప్రజలకు ఎరుకేనన్నారు. 10ఏళ్లు కడప ఎంపీగా పార్లమెంటులో జిల్లా కోసం నినదించారు. స్టీల్ ప్లాంట్ కోసం అనేక పర్యాయాలు పోరాటం చేశారు. పార్లమెంటు రికార్డులు పరిశీలిస్తే ఆ విషయం తేటతెల్లమౌతోంది. ఎక్కడో ఉన్న షర్మిలకు ఈవిషయం తెలియకపోవచ్చున్నారు. మీ స్వార్థ రాజకీయ ప్రయోజనాల కోసం అడ్డగోలు ఆరోపణలకు పరిమితమయ్యారని మండిపడ్డారు.

రాష్ట్రాన్ని చీల్చిన కాంగ్రెస్‌కు ఓటేయ్యాలా?

ఆంధ్రరాష్ట్ర ప్రజల ఆవేదన, ఆందోళనను ఏమాత్రం పరిగణలోకి తీసుకోకుండా రెండు ముక్కలుగా రాష్ట్రాన్ని విభజించిన కాంగ్రెస్ పార్టీకి ఓటేయ్యాలా? అంటూ ఆమె ప్రశ్నించారు. పీసీసీ అధ్యక్షురాలు షర్మిల నిస్సిగ్గుగా అభ్యర్థిస్తోందని ఎమ్మెల్యే సుధా ధ్వజమెత్తారు. కనీసం విభజిత రాష్ట్రానికి ప్రత్యేక హోదా కల్పించాలన్న ఆలోచన లేకుండా విభజించారన్నారు. కాంగ్రెస్ పార్టీ అధ్యక్షరాలి హోదాలో తెలుగు ప్రజలు రాష్ట్రంలో మిమ్మల్ని తిరగనివ్వడమే పాపమని మండిపడ్డారు. మీలాంటి స్వార్థపరుల కంటే సామాన్యుల దీవెనలు పుష్కలంగా వైఎస్ కుటుంబానికి సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి అండగా ఉన్నాయని తెలిపారు. కోట్లాది మంది ఆడపడుచులకు అండగా జగనన్న నిలిచారన్న వాస్తవాన్ని గ్రహించాలని హితవు పలికారు. శత్రువులతో చేతులు కలిపి పుట్టింటి భవిష్యత్‌ను నాశనం చేయాలని చూస్తున్న మీకు కడప పార్లమెంటు ఓటర్లు తగిన బుద్ధి చెప్పేందుకు సంసిద్ధులై ఉన్నారని ఆమె వెల్లడించారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్ ప్రజల్ని నమ్ముకున్న నాయకుడు. మీలాంటి స్వార్థపరులను నమ్ముకోలేదు. ప్రజలే ఆయనకు దేవుళ్లు. వారి అండదండలు ఉన్నన్నాళ్లు మీలాంటి వారి ఆరోపణలు గాలికి కొట్టుకుపోవడం ఖాయమని ఎమ్మెల్యే సుధా స్పష్టం చేశారు.

పోలింగ్ నిర్వహణపై సూక్ష్మ దృష్టి

జిల్లా ఎన్నికల అధికారి విజయరామరాజు



మాట్లాడుతున్న జిల్లా ఎన్నికల అధికారి విజయరామరాజు

కడప సెవెన్‌రోడ్స్: పోలింగ్ నిర్వహణపై సూక్ష్మ దృష్టి అవసరమని జిల్లా ఎన్నికల అధికారి విజయరామరాజు సూచించారు. బుధవారం జెడ్పీ సభా భవనంలో మైక్రో అబ్జర్వర్లకు నిర్వహించిన ఒకరోజు శిక్షణా కార్యక్రమంలో ఆయనతోపాటు ఎన్నికల సాధారణ పరిశీలకులు కునాల్ సిల్కు, భానుదాస్ పాలవెలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి మాట్లాడుతూ కేంద్ర ఎన్నికల సంఘం మార్గదర్శకాల మేరకు మైక్రో అబ్జర్వర్లు విధులు నిర్వర్తించాల్సి ఉంటుందన్నారు. బ్యాంకింగ్, ఇతర కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులను మాత్రమే మైక్రో అబ్జర్వర్లుగా నియమించారన్నారు. స్థానిక ప్రజలు, రాజకీయ నేతలతో పరిచయాలు, సంబంధాలు, ప్రమేయం లేకుండా పోలింగ్ నిర్వహణను సూక్ష్మ దృష్టితో పరిశీలించాలని కోరారు. మైక్రో అబ్జర్వర్లు ఏ పోలింగ్ కేంద్రంలో విధులు నిర్వర్తించాలనే సమాచారాన్ని పోలింగ్ తేదికి ముందుగా తెలియజేస్తామన్నారు. ఎలాంటి అసౌకర్యం లేకుండా వసతి సదుపాయాలు ఏర్పాటు చేస్తామన్నారు. ఏఎస్‌డీ ఓటర్ల జాబితా దగ్గర ఉంచుకుని పోలింగ్ కేంద్రానికి వచ్చే ఓటర్లను ఖచ్చితంగా పరిశీలించాలన్నారు. పీడీఎంఎస్ యాప్ ద్వారా ప్రతి రెండు గంటలకు ఒకసారి పోలింగ్ సరళి పరిశీలించాలన్నారు. ఎన్నికల పరిశీలకులు కునాల్‌సిల్కు, భానుదాస్ పాలవెలు మాట్లాడుతూ తాము పరిశీలించిన పోలింగ్ కేంద్రాల్లో ఈసీఐ నిబంధనల మేరకు అన్ని రకాల సదుపాయాలు ఉన్నాయన్నారు. మైక్రో అబ్జర్వర్లు ఎలాంటి ఒత్తిళ్లకు లోను కాకుండా సమర్థవంతంగా విధులు నిర్వర్తించాలన్నారు. కార్యక్రమంలో పలువురు అధికారులు, మైక్రో అబ్జర్వర్లు పాల్గొన్నారు.

ఈవీఎంలు, వీవీ ప్యాట్స్ ర్యాండమైజేషన్ పూర్తి

సార్వత్రిక ఎన్నికలకు సంబంధించి ఆయా పోలింగ్ కేంద్రాలకు ఎన్నికల సామగ్రిని కేటాయించే రెండవ విడత ర్యాండమైజేషన్ ప్రక్రియ సజావుగా పూర్తయింది. బుధవారం కలెక్టరేట్‌లోని ఎన్ఐసీ హాలులో జిల్లా ఎన్నికల అధికారి విజయరామరాజు, ఎన్నికల పరిశీలకులు కునాల్‌సిల్కు, భానుదాస్ పాలవె పర్యవేక్షణలో ఈవీఎంలు, వీవీ ప్యాట్స్ రెండవ విడత ర్యాండమైజేషన్ నిర్వహించారు. ఇందుకోసం ఎన్నికల కమిషన్ ప్రత్యేక సాఫ్ట్‌వేర్ అభివృద్ధి చేసింది. గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులు, ఎన్నికల బరిలో నిలిచిన అభ్యర్థుల సమక్షంలో జిల్లా ఎన్నికల లాగిన్‌నుంచి ఆన్‌లైన్ ద్వారా ర్యాండమైజేషన్ నిర్వహించారు. తొలుత కడప లోక్‌సభ, ఆ తర్వాత ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల పోలింగ్ స్టేషన్ల వారీగా ర్యాండమైజేషన్ నిర్వహించారు. ఈవీఎంలు, వీవీ ప్యాట్లు జీపీఎస్ ట్రాకింగ్, సెక్యూరిటీతో వాహనాల్లో తరలించనున్నారు.

మల్టీ ఆర్గాన్ డిస్ ఫంక్షన్ సిండ్రోమ్ చిన్నారికి పునర్జన్మ


విలేకరులతో మాట్లాడుతున్న డాక్టర్ హుసేన్

కడప కోటిరెడ్డిసర్కిల్ : కడప నగరం బాలాజీ నగర్‌లోని కేఎస్‌హెచ్ పురిటి, చిన్న పిల్లల హాస్పిటల్‌లో మల్టీ ఆర్గాన్ డిస్ ఫంక్షన్ సిండ్రోమ్ (ఎంఓడీఎస్)తో ఉన్న పురిటి బిడ్డకు వైద్యులు పునర్జన్మను ప్రసాదించారు. వివాహమైన 15 సంవత్సరాలకు లేకలేక ఆడపిల్ల జన్మించిందని సంతోషించే లోపే శిశువు అవయవాలు పనిచేయడం లేదని తెలియడంతో ఆ దంపతులు విలవిల్లాడిపోయారు. చికిత్స అనంతరం నవజాత శిశువు ఆరోగ్యంగా ఉండడంతో వారి సంతోషానికి అవధులు లేవు. మైదుకూరుకు చెందిన దంపతులు రామకృష్ణ, రోజా, వైద్యులు డాక్టర్ కె.సుమియాతో కలిసి పురిటి, చిన్నపిల్లల వైద్య నిపుణులు డాక్టర్ హుస్సేన్ మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రామకృష్ణ, రోజా దంపతుల బిడ్డకు అవయవాలు సక్రమంగా పనిచేయడం లేదని వైద్యులు తెలిపారన్నారు. వైద్యులు ఎవ్వరూ గ్యారంటీ ఇవ్వలేమని చెప్పారన్నారు. ఈ నేపథ్యంలో వారు తమను సంప్రదించారని తెలిపారు. శిశువుకు ఆక్సిజన్ సక్రమంగా అందకపోవడంతో పాటు, ఫిట్స్ వస్తున్నట్లు గమనించామన్నారు. అలాగే కిడ్నీలు పాడై, ఊపిరితిత్తుల నుంచి రక్తం కారుతున్నట్లు గుర్తించామన్నారు. ఇది మల్టీ ఆర్గాన్ డిస్ ఫంక్షన్ సిండ్రోమ్ అనే వ్యాధి లక్షణమన్నారు. తమ ఆసుపత్రిలో వెంటిలేటర్‌పై చికిత్స అందించడంతో కోలుకుందన్నారు. వారు ఆస్పత్రికి వచ్చినప్పుడు శిశువు కేవలం 1200 గ్రాములు మాత్రమే బరువు ఉందన్నారు. 650 గ్రాములు బరువు పెరిగి ప్రస్తుతం 1850 గ్రాముల బరువు ఉందన్నారు. శిశువు ఆరోగ్యంగా ఉందని చెప్పారు. ఈ సమావేశంలో కేహెచ్ఎస్ హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు.

అభివృద్ధి, సంక్షేమమే సీఎం జగన్ లక్ష్యం

వైఎస్ భారతిరెడ్డి, శ్వేత


సింహాద్రిపురం మండలం రావులకొలనులో వైఎస్ భారతిరెడ్డికి హారతి ఇస్తున్న మహిళలు


ఆప్యాయంగా బుగ్గ నిమిరి..


ప్రేమతో ముద్దాడి..

సింహాద్రిపురం: రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి పరిపాలన కొనసాగిస్తున్నారని సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సతీమణి వైఎస్ భారతిరెడ్డి, ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి సోదరి శ్వేత, వైఎస్సార్సీపీ ఎన్నికల పరిశీలకులు గండ్లూరి వీరశివారెడ్డి పేర్కొన్నారు. బుధవారం సింహాద్రిపురం మండలం రావులకొలకు గ్రామ పంచాయతీలో వైఎస్సార్సీపీ మండల అధ్యక్షుడు శ్రీకాంత్‌రెడ్డితో కలిసి వారు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ప్రచారం కోసం విచ్చేసిన వైఎస్ భారతిరెడ్డి, శ్వేతలకు వైఎస్సార్సీపీ నాయకులు స్థానిక గ్రామంలోని నాయకులు, కార్యకర్తలు ఘనంగా స్వాగతం పలికారు. ప్రచారంలో భాగంగా మండల ఎంపీపీ శ్రీకాంత్‌రెడ్డి డప్పు కొట్టి నాయకులు, కార్యకర్తలు ఉత్సాహపరిచారు. ఈ సందర్భంగా వారు గడపగడపకు వెళ్లి సార్వత్రిక ఎన్నికల్లో వైఎస్సార్సీపీ ఫ్యాన్ గుర్తుకు రెండు ఓట్లు వేసి అసెంబ్లీ అభ్యర్థిగా పోటీచేస్తున్న వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి, ఎంపీ అభ్యర్థిగా పోటీచేస్తున్న వైఎస్ అవినాష్‌రెడ్డిలను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను కోరారు. అనంతరం వారు మాట్లాడుతూ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చెప్పారంటే చేస్తారంతే అనే కొండంత నమ్మకం ప్రజల్లో ఉందని తెలియజేశారు. సంక్షేమంతోనే రాష్ట్రంలోని మహిళల్లో ఆర్థిక పరిస్థితులు మెరుగుపడ్డాయన్నారు. రాష్ట్ర భవిష్యత్తు కోసం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మరోసారి ముఖ్యమంత్రిగా చేసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. అలాగే కడప ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డిని గతంలో కంటే భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు. వైఎస్సార్సీపీ యువనాయకులు కొమ్మ సుకాంత్‌రెడ్డి, సోమల చంద్రహాస్ రెడ్డిల ఆధ్వర్యంలో గజమాలతో స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్సీపీ మండల నాయకులు, జడ్పీటీసీ ఝాన్సీ రాణి, ఎంపీపీ అరుణ, రామ్మోహన్‌రెడ్డి, కిషోర్ రెడ్డి, సోమశేఖర్‌రెడ్డి, బ్రహ్మానందరెడ్డి, సర్పంచ్ ఖమ్మం మహేశ్వర్‌రెడ్డి, చెన్నకేశవరెడ్డి, వెంకటనారాయణరెడ్డి, వెంకటరామిరెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, జగన్నాథరెడ్డి, వెంకట్‌రెడ్డి, గోపాల్‌రెడ్డి, సోమేశ్వర్‌రెడ్డి, వినోద్‌కుమార్‌రెడ్డి, రవిశంకర్ రెడ్డి, కేశం మహేశ్వర్‌రెడ్డి, మల్లికార్జున, కార్యకర్తలు, వైఎస్సార్సీపీ శ్రేణులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

చంద్రబాబును నమ్మే స్థితిలో ప్రజలు లేరు

- ఆయన మేనిఫెస్టోను ఎవరూ పరిగణనలోకి కూడా తీసుకోవడం లేదు
- అవసరం కోసం బాబు ఏమైనా చెప్తాడు.. అవసరం తీరాక ఏమీ చేయడు
- కడప ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి వ్యాఖ్యలు


ఎన్నికల ప్రచారంలో ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి, డిప్యూటీ సీఎం అంజద్‌బాషా తదితరులు

కడప కార్పొరేషన్: ప్రతిపక్షనేత చంద్రబాబును నమ్మే పరిస్థితిలో ప్రజలు లేరని కడప పార్లమెంటు సభ్యులు, వైఎస్సార్‌సీపీ కడప పార్లమెంటు అభ్యర్థి వైఎస్ అవినాష్ రెడ్డి అన్నారు. బుధవారం స్థానిక 44,45 డివిజన్ల పరిధిలో బాలాజీ నగర్ నందు వైఎస్సార్‌సీపీ కడప నియోజకవర్గ అభ్యర్థి ఎస్‌బి అంజద్‌బాషా, మేయర్ సురేష్‌బాబు, ఎమ్మెల్సీ ఎంపీ రామచంద్రారెడ్డిలతో కలిసి ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ ఆరునెలలుగా మేనిఫెస్టోలు విడుదల చేస్తోందని, సరికొత్తగా నిన్న మరో మేనిఫెస్టో రిలీజ్ చేశారన్నారు. 2014లో ఎన్నికల్లో టీడీపీ, బీజేపీ, జనసేన పార్టీలు కూటమిగా ఏర్పడి వారి ఫొటోలతో మేనిఫెస్టో ఇచ్చారన్నారు. కానీ మేనిఫెస్టోలో పేర్కొన్న ఒక్క హామీ కూడా అమలు చేసిన పరిస్థితి లేదన్నారు. ఫలితంగా చంద్రబాబు పూర్తిగా ప్రజల విశ్వాసం కోల్పోయాడన్నారు. ఈ రోజు మళ్లీ ఇష్టం వచ్చినట్లే హామీలు ఇస్తూ కొత్త మేనిఫెస్టో ఇవ్వడం విచిత్రంగా ఉందన్నారు. 'గతంలో అన్ని హామీలు ఇచ్చావు కదా చంద్రబాబూ.. ఒక్కటంటే ఒక్క హామీ అమలు చేశావా' అని ప్రజలు ప్రశ్నిస్తున్నారన్నారు. బాబు ఇస్తున్న హామీలను పట్టించుకోవడం లేదన్నారు. కాని పనిని, రాని పథకాన్ని ఎవరు పట్టించుకుంటారని ప్రశ్నించారు. వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చెప్తే చేస్తాడు, చేసేదే చెప్తాడని ప్రజలకు బాగా తెలుసన్నారు. చంద్రబాబు అవసరం కోసం ఏమైనా చెప్తాడని, అవసరం తీరాక ఏమీ చేయడన్నారు. అందువల్ల టీడీపీ మేనిఫెస్టోను ప్రజలు నమ్మే పరిస్థితి లేదని, అసలు దానిని పరిగణనలోకి కూడా తీసుకోవడం లేదన్నారు. 2014లో నరేంద్రమోడీ ఫొటోతో మేనిఫెస్టో ప్రకటించి ఒక్క హామీ అమలు చేయలేదని, 2024లో ఇదే జరుగుతుందని కాబోలు మోడీ ఫోటో లేకుండానే మేనిఫెస్టో ప్రకటించారని ఎద్దేవా చేశారు. 'అవసరం కోసం నీవు అందర్నీ వాడుతావు బాబూ, అనవసరంగా మమ్మల్ని ఎందుకు గబ్బు పట్టిస్తావు అన్నారో ఏమో.. అందుకే మోడీ ఫోటో వేయలేదు' అంటూ వ్యంగ్యంగా అన్నారు. బీజేపీ వాళ్ల ఫొటో లేకపోతే ఎవరు నమ్ముతారని, దానిని గూర్చి బాబు ఆలోచన కూడా చేయడం లేదని ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి చెప్పారు. ఈ కార్యక్రమంలో ఏపీ సోషల్ వెల్ఫేర్ బోర్డు చైర్మన్ పులి సునీల్, డిప్యూటీ మేయర్ నిత్యానందరెడ్డి, 44, 45 డివిజన్ల ఇన్‌చార్జులు రామక్రిష్టారెడ్డి, శ్రీనివాసులరెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు పి. జయచంద్రారెడ్డి, బంగారు నాగయ్య, సీహెచ్ సునీల్, పస్తం అంజి తదితరులు పాల్గొన్నారు.

కృత్రిమ మేధస్సుతో సామాజిక సమస్యలు పరిష్కారం


మాట్లాతున్న వీసీ విజయకుమార్

వేంపల్లె : కృత్రిమ మేధస్సుతో సామాజిక సమస్యలు ఎదుర్కొగలిగే అపారమైన సామర్థ్యం ఉందని రాజీవ్‌గాంధీ యూనివర్సిటీ ఆఫ్ నాలెడ్జ్ టెక్నాలజీస్ వైస్ చాన్సలర్ విజయకుమార్ పేర్కొన్నారు. బుధవారం ఇడుపులపాయలోని ఆర్‌కెవ్యాలీ ట్రిబుల్ ఐటీలో కోణం ఫౌండేషన్ ఆధ్వర్యంలో రెండవ విడత కోణం ఫెలోషిప్‌ను ఆయన బుధవారం ప్రారంభించారు. అనంతరం ఇడుపులపాయ ట్రిబుల్‌ఐటీకి చెందిన పూర్వ విద్యార్థి సందీప్ కోణం నెలకొల్పి నిర్వహిస్తున్న కోణం ఫౌండేషన్ సంస్థ ఫెలోషిప్ రూపకల్పనలను వైస్ ఛాన్సలర్ ప్రశంసించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇది కేవలం నమూనా వరకు మాత్రమే పరిమితం కాకుండా అమలు చేయగల పరిష్కారాల ప్రాజెక్టుల పట్ల వారి అంకిత భావాన్ని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఆర్‌కే వ్యాలీ డైరెక్టర్ కుమారస్వామిగుప్తా, పరిపాలన అధికారి రాంభూపాల్‌రెడ్డి, అసిస్టెంట్ ప్రొఫెసర్ మహమ్మద్ రఫీ, కోణం ఫౌండేషన్ ప్రతినిధి సమరసింహారెడ్డి, ఇతర అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

వైభవంగా వసంతోత్సవం


అశ్వవాహనంపై ముక్తి రామలింగేశ్వరుడు

ప్రొద్దుటూరు కల్చరల్ : స్థానిక రామేశ్వరంలోని శ్రీ ముక్తిరామ లింగేశ్వరస్వామి ఆలయంలో గంగారాజరాజేశ్వరి సమేత ముక్తిరామలింగేశ్వరస్వామి వసంతోత్సవాన్ని బుధవారం వైభవంగా నిర్వహించారు. తెల్లవారుజామున సైకతలింగానికి మహాన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకం, రాజరాజేశ్వరి అమ్మవారికి, చండీమాతకు, శ్రీచక్రానికి విశేష అభిషేకాలు, కుంకుమార్చనలు నిర్వహించి ప్రత్యేకంగా అలంకరించారు. లోక కల్యాణార్థం గణపతి, నవగ్రహ, రుద్ర, శాంతి హోమాలను నిర్వహించి పూర్ణాహుతి సమర్పించారు. గంగారాజరాజేశ్వరి సమేత ముక్తి రామలింగేశ్వరస్వామి ఉత్సవ మూర్తులను పురవీధుల్లో శివ నామస్మరణల మధ్య అశ్వవాహనంపై వసంతోత్సవం నిర్వహించారు. భక్తులు రంగులు చల్లుకుంటూ గ్రామోత్సవం, వసంతోత్సవంలో ఉత్సాహంగా పాల్గొన్నారు. అనంతరం ఆలయంలోని కోనేరులో త్రిశూల స్నానం జరిపారు. కాగా గురువారం సాయంత్రం నిర్వహించే పుష్పయాగంతో బ్రహ్మోత్సవాలు ముగుస్తాయని కార్యక్రమంలో భక్తులు పాల్గొనాలని ఆలయ కమిటీ చైర్మన్ రాజారెడ్డి కోరారు.

వ్యక్తి అదృశ్యం


చంద్రశేఖర్

మదనపల్లె : మండలంలోని కొత్త ఇండ్లు రంగారెడ్డి కాలనీకి చెందిన రామచంద్ర కుమారుడు బండి చంద్రశేఖర్(45) ఏప్రిల్ 29వతేదీ సాయంత్రం నుంచి కనిపించడం లేదని కుటుంబ సభ్యులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఆచూకీ తెలిసినవారు తాలూకా సీఐ 9440796742, ఎస్.ఐ 9440796743కు ఫోన్ చేయాలని తాలూకా సీఐ ఎం.శేఖర్ కోరారు.

విద్యుత్ షాక్‌తో మహిళ మృతి


లక్ష్మిదేవి(ఫైల్)

బ్రహ్మంగారిమఠం : మండలంలోని మైదుకూరు -బద్వేలు జాతీయ రహదారి నందిపల్లె దగ్గర ఉన్న దొడ్ల డెయిరీలో బుధవారం రాత్రి విద్యుత్ షాక్‌తో ముడుమాల లక్ష్మీదేవి (40) అనే మహిళ మృతి చెందినట్లు ఎస్ఐ విద్యాసాగర్ తెలిపారు. మృతురాలు బద్వేలు పట్టణంలోని కృష్ణదేవరాయలు నగర్‌లో నివాసం ఉంటున్నట్లు తెలిపారు. దొడ్ల డెయిరీ నిర్వాహకుల నిర్లక్ష్యంతోనే మృతి చెందిందని మృతురాలి బంధువులు ఆరోపిస్తున్నారు. ఈమేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

152 మద్యం బాటిళ్లు, బైకు స్వాధీనం


మద్యం బాటిళ్లు, బైకు, నిందితులతో ఎస్ఈబీ అధికారులు

ప్రొద్దుటూరు క్రైం : స్థానిక స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో స్టేషన్ పరిధిలో అక్రమంగా మద్యం తరలిస్తున్న 152 ఆంధ్ర మద్యం బాటిళ్లు, బైకును స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఈబీ సీఐ మహేష్‌కుమార్ తెలిపారు. బుధవారం స్థానిక ఎస్ఈబీ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ ఎస్పీ ఆదేశాలతో, ఏఎస్పీ ఎస్ఈబీ సూచనల మేరకు అక్రమ మద్యం రవాణాదారులపై దాడులు నిర్వహించామన్నారు. ఈ దాడులలో రాజుపాళెం మండలం పర్లపాడు గ్రామానికి చెందిన అచ్యుతుడు, శ్రీనివాసులు అనే ఇరువురిని అదుపులోకి తీసుకున్నామన్నారు. వారి వద్ద నుంచి 152 ఆంధ్ర మద్యం బాటిళ్లు, మోటార్ బైకును స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసినట్లు తెలిపారు. మద్యం సరఫరా చేసిన మద్యం దుకాణాల సేల్స్‌మెన్‌లను గుర్తించి వారిపై కూడా కేసు నమోదు చేసినట్లు పేర్కొన్నారు. ఈ దాడులలో ఎస్ఐ కిశోర్, సిబ్బంది పాల్గొన్నారు.

టీడీపీ ఎన్నికల కోడ్ ఉల్లంఘన

– ఇద్దరు టీడీపీ నాయకులపై కేసు నమోదు


ఎస్.రామాపురం హైస్కూల్‌లో పోలీసులు టెంట్‌లు తొలగించిన దృశ్యం

పెండ్లిమర్రి : పెండ్లిమర్రి మండలంలోని మొయిళ్లకాల్వ గ్రామ పంచాయతీలోని ఎస్.రామాపురం గ్రామంలో బుధవారం టీడీపీ నాయకులు ఎన్నికల కోడ్ ఉల్లంఘించారు. టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి పుత్తా చైతన్యరెడ్డి తరపున ఆయన కుటుంబ సభ్యులు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా పరిషత్ హైస్కూల్‌లో టెంట్‌లు వేసి భోజనాలు ఏర్పాటు చేశారు. స్థానికులు అధికారులకు ఫిర్యాదు చేయడంతో సంఘటనా స్థలానికి ఎంపీడీఓ జగన్‌మోహన్‌రెడ్డి, పంచాయతీ కార్యదర్శి నాగసుబ్బారెడ్డి, పోలీసులు చేరుకుని టెంట్‌లు, భోజన సామగ్రిని తీసివేయించారు. దీనికి కారణమైన అదే గ్రామానికి చెందిన టీడీపీ నాయకులు నాగేశ్వర్‌రెడ్డి, పిచ్చిరెడ్డిలపై పెండ్లిమర్రి పోలీసు స్టేషన్‌లో ఎన్నికల కోడ్ ఉల్లంఘన కేసు నమోదు చేశారు.

వివాహిత మృతి కేసులో అరెస్టు

కడప అర్బన్ : కడప రిమ్స్ పోలీసు స్టేషన్ పరిధిలోని రామాంజనేయపురం సాగర్‌కాలనీలో నివాసం ఉంటున్న లతిక అలియాస్ లత (22) అనే మహిళ అనుమానాస్పద స్థితిలో మృతి చెందింది. మృతురాలి తండ్రి లక్ష్మినారాయణ తన కుమార్తెను ఆమె భర్త, అత్తమామలే చంపేశారని పోలీసులకు ఫిర్యాదు చేశారు. నిందితులైన మృతురాలి భర్త కుంచెం సాయి అలియాస్ సాయికుమార్ (26), అతని తల్లి కుంచెపు పద్మ అలియాస్ శాంతి, తండ్రి కుంచెపు లింగన్నలను బుధవారం కడప పాతబైపాస్ రోడ్డులో సీఐ కె. రామచంద్ర, సిబ్బంది అరెస్టు చేశారు.

Format C-1
(for candidate to publish in Newspapers,TV)

Declaration about criminal cases
(As per the judgment dated 25th September, 2018, of Hon'ble Supreme Court in WP (Civil)No. 536 of 2011 (Public Interest Foundation & Ors. Vs.Union of India & Anr.)
Name and address of candidate : **Yeduguri Sandinti Jagan Mohan Reddy, Door No. 3-9-77, Pulivendla, YSR Kadapa District, Andhra Pradesh - 516390.**
Name of political party : **Yuvajana Sramika Rythu Congress Party**
Name of Election : **Andhra Pradesh State Legislative Assembly 2024**
*Name of Constituency : **129 - Pulivendla**
I Yeduguri Sandinti Jagan Mohan Reddy, candidate for the above mentioned election, declare for public information the following details about my criminal antecedents:

Sl. No	**Name of court**	**Case No**	**Status of case**	**Section(s) of Acts concerned and brief description of offence(s)**
1.	The Court of Principal Special Judge For CBI Cases, Hyderabad	SC No. 3 OF 2021	Consideration of charges	Section 4 R/W Section 3 Of Prevention Of Money Laundering Act, 2002. (I) Section 4: Punishment for money-laundering. (II) Section 3: The act of money laundering.
2.	The Court of Principal Special Judge For CBI Cases, Hyderabad	SC No. 2 OF 2021	Consideration of charges	Section 4 R/W Section 3 Of Prevention Of Money Laundering Act, 2002. (I) Section 4: Punishment for money-laundering. (II) Section 3: The act of money laundering.
3.	The Court of Principal Special Judge For CBI Cases, Hyderabad	SC No. 1 OF 2021	Consideration of charges	Section 4 R/W Section 3 Of Prevention Of Money Laundering Act, 2002. (I) Section 4: Punishment for money-laundering. (II) Section 3: The act of money laundering.
4.	The Court of Principal Special Judge For CBI Cases, Hyderabad [Previous Court: The Court of the Metropolitan Sessions Judge, Nampally, Hyderabad]	SC No. 1 OF 2020 [OLD CASE NO. SC No. 92 OF 2016]	Consideration of charges	Section 4 R/W Section 3 And Section 8 (5) Of Prevention Of Money Laundering Act, 2002. (I) Section 4: Punishment for money-laundering. (II) Section 3: The act of money laundering. (III) Section 8 (5): Where on conclusion of a trial for any scheduled offence, the person concerned is acquitted, the attachment of the property or retention of the seized property or record under sub-section (3) and net income, if any, shall cease to have effect.
5.1	Judge, SPL. Court for Trial of cases relating to elected MPs and MLAs, Vijayawada cum VIII Addl. District and Sessions Judge cum V Addl. Metropolitan Sessions Judge, Vijayawada, Krishna District	C.C. No. 33 of 2018	For Appearance	Sections 499, 500, 501, 502 r/w Section 34 of Indian Penal Code, 1860 (I) Section 499 of IPC: Defamation. (II) Section 500 of IPC: Punishment for Defamation. (III) Section 501 of IPC: Printing or engraving matter known to be defamatory. (IV) Section 502 of IPC: Sale of printed or engraved substance containing defamatory matter. (V) Section 34 of IPC: Acts done by several persons in furtherance of common intention.
6.	The Court of Principal Special Judge for CBI Cases, Hyderabad	SC No. 2 OF 2018	Consideration of Charges	Section 4 r/w Section 3 of Prevention of Money Laundering Act, 2002. (I) Section 4: Punishment for money-laundering. (II) Section 3: The act of money laundering.
7.	The Court of Principal Special Judge for CBI Cases, Hyderabad	SC No. 1 OF 2018	Consideration of Charges	Section 4 r/w Section 3 of Prevention of Money Laundering Act, 2002. (I) Section 4: Punishment for money-laundering. (II) Section 3: The act of money laundering.
8.	FIR filed with: Nandyala III Town Police Station, AP (No Cognizance taken yet)	FIR No.: 192/2017	Investigation Pending	Sections 188, 504,506 of Indian Penal Code And Section 125 of Representation Of People Act, 1951 (I) Section 188 of IPC: Disobedience to order duly promulgated by public Servant. (II) Section 504 of IPC: Intentional insult with intent to provoke breach of the peace. (III) Section 506 of IPC: Punishment for criminal intimidation. (IV) Section 125 of RPA, 1951: Promoting enmity between classes in connection with election.
9.	The Court of Principal Special Judge for CBI Cases, Hyderabad	SC No. 2 of 2017	Consideration of Charges	Section 4 R/W Section 3 of Prevention of Money Laundering Act, 2002 (I) Section 4: Punishment for money-laundering. (II) Section 3: The act of money laundering.
10.	FIR filed with: Nandyala III Town Police Station, AP (No Cognizance taken yet)	FIR No.: 177/2017	Investigation Pending	Section 125 of Representation of People Act, 1951. (I) Section 125 of RPA, 1951: Promoting enmity between classes in connection with election.
11.	FIR filed with: Kakinada III TOWN POLICE STATION AP (No Cognizance taken yet)	FIR No.: 122/2017	Investigation Pending	Sections 153A & 506 of Indian Penal Code, 1860 (I) Section 153A of IPC, 1860: Promoting enmity between different groups on ground of religion, race, place of birth, residence, language, etc., and doing acts prejudicial to maintenance of harmony. (II) Section 506 of IPC, 1860: Punishment for Criminal Intimidation.
12.	FIR filed with: Police Station Ramagiri (No Cognizance taken yet)	FIR No.: 23/2016	Investigation Pending	Sections 116, 153A, 500 OF Indian Penal Code, 1860. Section 116 of IPC, 1860: Abetment of offence punishable with imprisonment-if offence be not committed. Section 153A of IPC, 1860: Promoting enmity between different groups on ground of religion, race, place of birth, residence, language, etc., and doing acts prejudicial to maintenance of harmony. Section 500 of IPC, 1860: Punishment for Defamation.
13.	FIR filed with: POLICE STATION: MANGALAGIRI (R), GUNTUR URBAN	FIR No. 59/2016	Investigation Pending	Sections 425, 427, 505(II) R/W 24 OF Indian Penal Code, 1860 (I) Section 425 of IPC: Mischief. (II) Section 427 of IPC: Mischief causing damage to the amount of fifty rupees. (III) Section 505(ii) of IPC: Statements conducing to public mischief by creating or promoting enmity, hatred or ill-will between classes (IV) Section 24: Dishonestly
14.	FIR filed with: Police Station, Ponnur Rural, Guntur (No Cognizance taken yet)	FIR No.: 45/2016	Investigation Pending	Sections 500 and 501 of Indian Penal Code, 1860 (I) Section 500 of IPC: Punishment for Defamation. (II) Section 501 of IPC: Printing or engraving matter known to be defamatory
15.	The Court Of Principal Special Judge For CBI Cases, Hyderabad	SC No. 2 of 2016	Consideration of Charges	Section 4 r/w section 3 of prevention of money laundering act, 2002. (I) Section 4: Punishment for money-laundering. (II) Section 3: the act of money laundering.
16.	The Court of Principal Special Judge For CBI Cases, Hyderabad Previous Court: The Court of The Metropolitan Sessions Judge, Nampally, Hyderabad	New Case No. SC No. 1 of 2016 Old Case No. SC No. 106 of 2015	Consideration of Charges	Section 3, 4 & 8(5) Of Prevention of Money Laundering Act (I) Section 3: Offence of money-laundering. (II) Section 4: Punishment for money-laundering. (III) Section 8 (5): Where on conclusion of a trial for any scheduled offence, the person concerned is acquitted, the attachment of the property or retention of the seized property or record under sub-section (3) and net income, if any, shall cease to have effect.
17.	The Court of Hon'ble Principal Special Judge For CBI Cases, Hyderabad	C.C no. 26 of 2014	Consideration of Charges	Section 120-b, 420, 409 of IPC and u/Sec 11, 13(2) r/w 13 (1) (c) & (d) of Prevention of Corruption Act, 1988. (I) Section 120-B: Punishment of Criminal Conspiracy. (II) Section 420: Cheating and dishonestly inducing delivery of property. (III) Section 409: Criminal breach of trust by public servant, or by banker, merchant or agent. (IV) Section 11, 13 (2) r/w 13 (1) (c) & (d) of Prevention of Corruption Act: a) Section 11 of PC Act: Public servant obtaining valuable thing. (b) Section 13 (2): Punishment for Criminal misconduct by a Public Servant. (c) Section 13 (1) (c) & (d): Criminal misconduct by a Public Servant.
18.	FIR filed at Saroor Nagar Police Station, Cyberabad, Hyderabad (No Cognizance taken yet)	FIR No.: 861/2013	Pending Investigation	Section 3 Of Prevention Of Insults To Honour Act, 1971 Section 3 of Prevention of Insults to Honour Act, 1971: Prevention of singing of Indian National Anthem

-మిగతా 10వ పేజీలో..

మేనిఫెస్టో అమలు చేయలేమనే బీజేపీ తప్పుకుంది : ఎమ్మెల్యే రాచమల్లు

ప్రొద్దుటూరు : టీడీపీ, జనసేన కూటమి ముద్రించిన మేనిఫెస్టోను బీజేపీ రాష్ట్ర పరిశీలకుడు సిద్ధార్థ్‌నాథ్ సింగ్ పట్టుకోవడానికి కూడా అంగీకరించలేదని, దీనిని బట్టి ఆ మేనిఫెస్టోలోని అంశాలు ఏమాత్రం అమలుకు సాధ్యమో ప్రజలు పరిశీలించాల్సి ఉందని ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాదరెడ్డి తెలిపారు. స్థానిక వైఎస్సార్‌సీపీ రాష్ట్ర అదనపు కార్యదర్శి పోరెడ్డి నరసింహారెడ్డి కార్యాలయంలో బుధవారం ఎమ్మెల్యే విలేకరులతో మాట్లాడుతూ ఎన్నికలు సమీపిస్తున్న వేళ ప్రజలందరూ అప్రమత్తంగా ఉంటూ అన్నింటిని క్షుణ్ణంగా పరిశీలించి అమూల్యమైన తమ ఓటును వేయాలని కోరారు. ఎవరి మాటలు నమ్మచ్చో, ఎలాంటి పరిపాలన అందిస్తారో.. గత అనుభవాలను పరిశీలించాలని సూచించారు. మేనిఫెస్టోలో ప్రధాని మోదీ ఫొటోను కూడా ముద్రించేందుకు బీజేపీ ఆమోదం తెలపలేదన్నారు. చంద్రబాబు చెప్పినవి అమలుకు సాధ్యం కాని హామీలు కావడం వల్లే ఇలా జరిగిందన్నారు. ముఖ్యమంత్రి జగన్ పరిమితమైన సంక్షేమ పథకాలను మేనిఫెస్టోలో ప్రకటించారన్నారు. గత ఐదేళ్లు సంక్షేమ పథకాలను అమలు చేసిన జగన్ మరికొన్నింటిని పెంచారని తెలిపారు. ఇది ప్రజలందరికి ఆమోద యోగ్యమైనదని, అమలుకు సాధ్యమని చెప్పారు.


మాట్లాడుతున్న ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాదరెడ్డి

-9వ పేజీ తరువాయి

19.	Court Of Hon'ble Principal Special Judge For CBI Cases, Hyderabad	C.C NO. 28 of 2013	Consideration of Charges	Section 120-B R/W 420, 468, 471 Indian Penal Code, 1860 & Sec. 9 Of Prevention Of Corruption Act, 1988 (I) Section 120-B r/w 420 of IPC: a) Section 120-B: Punishment of Criminal Conspiracy. b) Section 420 : Cheating and dishonestly inducing delivery of property. (II) Section 468: Forgery for purpose of cheating. (III) Section 471: Using as genuine a forged (document or electronic record) (IV) Section 9 of Prevention of Corruption Act: Taking gratification, for exercise of personal influence with public servant.
20.	Court of Hon'ble Principal Special Judge For CBI Cases, Hyderabad	C.C NO. 27 of 2013	Consideration of Charges	Section 120-B, 420 of Indian Penal Code & Sec.9 of Prevention of Corruption Act, 1988. (I) Section 120-B: Punishment of Criminal Conspiracy. (II) Section 420: Cheating and dishonestly inducing delivery of property. (III) Section 9 of Prevention of Corruption Act: Taking gratification, for exercise of personal influence with public servant.
21.	Court of Hon'ble Principal Special Judge For CBI Cases, Hyderabad	C.C NO. 26 of 2013	Consideration of Charges	Section 120-B r/w 420 of Indian Penal Code, 1860 & Sec.9 of Prevention of Corruption Act, 1988. (I) Section 120-B r/w 420 of IPC: a) Section 120-B: Punishment of Criminal Conspiracy. b) Section 420: Cheating and dishonestly inducing delivery of property. (II) Section of Prevention of Corruption Act: Taking gratification, for exercise of personal influence with public servant.
22.	Court of Hon'ble Principal Special Judge For CBICases, Hyderabad	C.C NO. 25 of 2013	Consideration of Charges	Section 120-B, 420 Indian Penal Code, 1860 And 107 Of IPC r/w 13(2) r/w 13(1) (D) Prevention of Corruption Act. (I) Section 120-B: Punishment of Criminal Conspiracy. (II) Section 420: Cheating and dishonestly inducing delivery of property. (III) Section 107 of IPC r/w 13 (2) r/w 13 (1) (d) Prevention of Corruption of Act: (a) Section 107 of IPC: Abetment of a thing. (b) Section 13 (2) of P.C.Act: Punishment for Criminal misconduct by a Public Servant. (c) Section 13 (1) (d): Criminal misconduct by Public Servant
23.	Court of Hon'ble Principal Special Judge For CBI Cases, Hyderabad	C.C NO. 24 of 2013	Consideration of Charges	Section 120-B r/w 420, 420 of Indian Penal Code, 1860 And Sec.9 & 12 of Prevention of Corruption Act, 1988 I) Section 120-B r/w 420 of IPC: a) Section 120-B: Punishment of Criminal Conspiracy. b) Section 420: Cheating and dishonestly inducing delivery of property. (II) Section 420: Cheating and dishonestly inducing delivery of property. (III) Section 9 & 12 of Prevention of Corruption Act: a) Section 9: Taking gratification, for exercise of personal influence with public servant. b) Section 12: Punishment for abetment of offences defined in Section 7 or 11 of PC Act.
24.	Court of Hon'ble Principal Special Judge For CBI Cases, Hyderabad	C.C NO. 12 of 2013	Consideration of Charges	Section 120-B, 420 of Indian Penal Code, 1860 And Section 9 of Prevention of Corruption Act (I) Section 120-B r/w 420 of IPC: a) Section 120-B: Punishment of Criminal Conspiracy. b) Section 420: Cheating and dishonestly inducing delivery of property. (II) Section 420: Cheating and dishonestly inducing delivery of property. (III)Section 9 of Prevention of Corruption Act: Taking gratification, for exercise of personal influence with public servant.
25.	Court of Hon'ble Principal Special Judge For CBI Cases, Hyderabad	C.C NO. 14 of 2012	Consideration of Charges	Section 120-B, 420, 409 of Indian Penal Code, 1860 And Section 9 And 12 of Prevention of Corruption Act (I) Section 120-B: Punishment of Criminal Conspiracy. (II) Section 420: Cheating and dishonestly inducing delivery of property. (III) Section 409: Criminal breach of trust by public servant, or by banker, merchant or agent. (IV) Section 9 & 12 of Prevention of Corruption Act: a) Section 9: Taking gratification, for exercise of personal influence with public servant. b) Section 12: Punishment for abetment of offences defined in Section 7 or 11 of PC Act.
26.	Court of Hon'ble Principal Special Judge For CBI Cases, Hyderabad	C.C NO. 10 of 2012	Consideration of Charges	Section 120-B, 420 & 471 of Indian Penal Code And Section 9 & 12 of Prevention of Corruption Act (I) Section 120-B: Punishment of Criminal Conspiracy. (II) Section 420: Cheating and dishonestly inducing delivery of property. (III) Section 471: Using as genuine a forged (document or electronic record) (IV) Section 9 & 12 of Prevention of Corruption Act: a) Section 9: Taking gratification, for exercise of personal influence with public servant. b) Section 12: Punishment for abetment of offences defined in Section 7 or 11 of PC Act.
27.	Court of Hon'ble Principal Special Judge For CBI Cases, Hyderabad	C.C NO. 9 of 2012	Consideration of Charges	Section 120-B r/w 420, 420 & 471 Of Indian Penal Code, 1860 (I) Section 120-B r/w 420 of IPC: a) Section 120-B: Punishment of Criminal Conspiracy. b) Section 420: Cheating and dishonestly inducing delivery of property. (II) Section 420 & 471 of IPC: a) Section 420: Cheating and dishonestly inducing delivery of property. b) Section 471: Using as genuine a forged (document or electronic record)
28.	Court of Hon'ble Principal Special Judge For CBI Cases, Hyderabad	C.C NO. 8 of 2012	Consideration of Charges	Section 12 r/w 11 of Prevention of Corruption Act and Section 120-B r/w 420 Of Indian Penal Code, 1860 (I) Section 12 r/w 11 of Prevention of Corruption Act: (a) Section 11: Public servant obtaining valuable thing, without consideration from person concerned in proceeding or business transacted by such public servant. (b) Section 12: Punishment for abetment of offences defined in Section 7 or 11 of P.C. Act. (II) Section 120 B R/w 420 of I.P.C: a) Section 120 B: Punishment of Criminal Conspiracy. b) Section 420: Cheating and dishonestly inducing delivery of property.
29.	FIR Filed With Police Station, Vempalle Police Station Andhra Pradesh No Cognizance taken yet	F.I.R No.114/2008	Investigation Pending	Section 177 Of Motor Vehicles Act, 1988 & Section 34 of Indian Penal Code, 1860. (I) Section 177 of Motor Vehicles Act, 1988: General provision for punishment of offences (II) Section 34 of Indian Penal Code: Acts done by several persons in furtherance of common intention

(B) Details about cases of conviction for criminal offences

Sl. No.	**Name of Court & date(s) of order(s)**	**Description of offence(s) & punishment imposed**	**Maximum Punishment Imposed**
NOT APPLICABLE			